**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24-06-2018.**

# వై.ఎస్.ఆర్ కాలనీలో విస్తృతమైన కార్డెన్ సెర్చ్

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షణ మరియు వివిధ దొంగతనాల నివారణ చర్యలో భాగంగా, చెడునడత కలిగిన వ్యక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై కార్డన్ సెర్చ్‌లను ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో నిర్వహించడం జరుగుతోంది.

తద్వారా అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ప్రజలు ఈ పోలీస్ శాఖ నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందిచాల్సిందిగా కోరుతున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారాన్ని పోలీసులకు తెలియజేసి తమ వంతు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ నేపథ్యంలో ఈ మధ్యకాలంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను పురస్కరించుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ది.23/ 24.06.2018న తెల్లవారు జామున టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి నందు వైఎస్ఆర్ కాలనీలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లు, పాత నేరస్థులు గురించి సమగ్ర సమాచారం సేకరించడంతో పాటు ప్రస్తుతం వారి నడవడిక, కార్యకలాపాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో ఐరిస్‌తో తనిఖీలు నిర్వహించడం ద్వారా 65 మంది చెక్ చేయగా వారిలో గుట్కా కేసులోని పాత నేరస్తులు-2 మరియు సస్పెక్ట్ షీటర్లు-3 అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారితోపాటు 448 వాహనాలను చెక్ చేయగా వాటిలో ఎటువంటి రికార్డు లేని 17 మోటారు సైకిళ్ళను, 2-ఆటోలను సీజ్ చేయడం జరిగింది.

మునుముందు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి శాంతి భద్రతలు, ప్రజల భద్రతను మరింత పెంపొందిస్తామని తెలియజేస్తున్నాము. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న ఇటువంటి కార్యక్రమాల వలన ప్రజలు కొంత అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది. కావున చైతన్యవంతులైన విజయవాడ నగర ప్రజలు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను అవగాహనతో గ్రహించి సహకరించగలరని కోరుతున్నాము.

ఈ కార్డెన్ సెర్చ్‌లో లా & ఆర్డర్-1 ఇన్‌ఛార్జ్ డిసిపి శ్రీ నవాబ్‌జాన్, క్రైం డిసిపి శ్రీమతి షిరీన్ బేగం, మరియు లా & ఆర్డర్, సిసిఎస్, ట్రాఫిక్ ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

--xx--